***RELEASED FROM***
***CPI(M) State Office***
H.No. 27-28-12, Yamalavari Street,
Governor Pet, Vijayawada -2
PH 0866 - 2577202, Fax : 0866-2577203.
E-mail: cpimap@gmail.com

# వామపక్ష పార్టీలు

ప్రచురణార్థం/ ప్రసారార్థం :

విజయవాడ,
**తేది : 29 జూలై, 2020.**

## ప్రజలపై భారాలు మోపే సంస్కరణలకు
## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వస్తి చెప్పాలి.

రాష్ట్రాలు అప్పులు తెచ్చుకోవాలంటే ఆర్థిక సంస్కరణలు అమలు జరపి తీరాలంటూ నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అనేక ఆంక్షలను విధించడాన్ని వామపక్ష పార్టీలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. అలాగే ఎఫ్ఆర్బిఎం (**Fiscal Responsibility and Budget Management**) చట్టం ప్రకారం అదనపు రుణం పొందడానికి కేంద్రం విధించిన షరతులను ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి సోమవారం జరిగిన సమీక్షా సమావేశంలో అంగీకరించినట్లు మీడియాలో వచ్చిన వార్తల పట్ల వామపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం వివరణ ఇవ్వాలని కోరుతున్నాయి. ఒకవేళ సంస్కరణల అమలు ఆలోచన నిజమైతే వెంటనే ఉపసంహరించుకోవాలని వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.

ఒకేదేశం, ఒకే కార్డు విధానంలో చేరి తీరాలన్న షరతు మూలంగా రాష్ట్రంలో 60 లక్షల కుటుంబాలకు రేషన్ రద్దు చేయబడుతుంది. అలాగే పట్టణాల స్వావలంబన పేరుతో మున్సిపల్ సంస్కరణలో భాగంగా ఆస్తి పన్ను పెంచడం, యూజర్ చార్జీలు వడ్డించడం ప్రజలకు భారం అవుతుంది. సులభతర వాణిజ్యం పేరుతో కార్మికులు, ఉద్యోగస్తులకు వెసులుబాటుగా ఉన్న చట్టాలు రద్దు చేయబడతాయి. 8 గంటల పని విధానం నుండి 12 గంటల పనివిధానం అమలులోకి కార్మికులు ఈడ్వబడతారు. విద్యుత్ రంగంలో రాష్ట్రాల హక్కులు హరింపుతో సామాన్యులకు రాయితీలు, రైతులకు ఉచిత విద్యుత్ రద్దవుతుంది.

కేంద్రం విధించిన ఈ షరతులను తిరస్కరించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు అంగీకరించాలని ఆలోచన చేయడం తీవ్ర తప్పిదమే అవుతుంది. ఫలితంగా ప్రజలపై భరించలేని భారాలు మోపబడతాయి. సామాజిక భద్రతకు ప్రమాదం ఏర్పడుతుంది. కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సంస్కరణల అమలు ఆలోచనను ఉపసంహరించుకోవాలని వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.

| | | |
|---|---|---|
| Ramakrishna | | సం/- |
| (కె.రామకృష్ణ) | (పెనుమల్లి మధు) | (వై.సాంబశివరావు) |
| సిపిఐ | సిపిఐ(యం) | సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ |
| J. Kishore Babu | | సం/- |
| (జాస్తి కిషోర్బాబు) | (కాటం నాగభూషణం) | (బి.బంగార్రావ్) |
| సిపిఐ(యంఎల్) | యంసిపిఐ(యు) | సిపిఐ(యంఎల్) లిబరేషన్ |

| | | | |
|---|---|---|---|
| సం/- | | | |
| (చిట్టిపాటి వెంకటేశ్వర్లు) | (బి.ఎస్. అమర్నాథ్) | (పి.వి.సుందరరామరాజు) | (జానకి రాములు) |
| సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ | యస్యుసిఐ(సి) | ఫార్వర్డ్బ్లాక్ | రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ |